శ్రేష్ఠ పథకం, పరీక్షపై విస్తృత అవగాహన కల్పించండి

ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర ప్రభుత్వం పరిధిలో అమలయ్యే శ్రేష్ఠ పథకం గురించి, దానిలో చేరేందుకు నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి సీబీఎస్ సిలబస్ బోధించే పాఠశాలలను, జూనియర్ కళాశాలలను ఎంపిక చేయాలని పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేసేందుకు గాను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బాల, బాలికల ప్రయోజనార్థం అమలు చేస్తున్న ఈ పథకం తాలూ క ఫలాలు వారికి దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2022-23 విద్యా సంవత్సరంలో చేరేందుకు గాను వచ్చే ఏప్రిల్ మాసంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జాతీయ అర్హత పరీక్ష ఉంటుందని.. సంబంధిత పరీక్షకు ఆయా పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులను గుర్తించి తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు. శ్రేష్ఠ పథకంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు 2500 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 500 సీట్లు కలిపి మొత్తం 3వేల సీట్లు జాతీయ స్థాయిలో అందుబాటులో ఉంటా యని వాటిలో అత్యధి కంగా జిల్లా విద్యార్థులు సాధించే విధంగా పక్కా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్‌తో పాటు ఇతర ఆర్థిక సహాయం లభిస్తుందని వీటన్నింటిపైనా విద్యార్థులకు, సంబంధిత విద్యా సంస్థల నిర్వాహకులకు వివరించాలని ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ అధికారులకు సూచించారు. సంబంధిత వివరాలతో కూడిన జాబితాలను తదుపరి చర్యల నిమిత్తం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాలని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సమన్వయ ఉండాలి : డిప్యూటీ స్పీకర్ పీడిక

విశాలాంధ్ర-మెంటాడ: తెలుగు ఇంగ్లీష్ మీడియం పై పటుత్వం కలిగేలా విద్యావిధానంలో పలు మార్పులు తీసుకువస్తూ ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలలో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు టీచర్లకు ఉచితంగా క్యాబ్ లు ఇవ్వడం జరుగుతుందని పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజనులుగా తీర్చిదిద్దెల డిజిటల్ విధానంలో పాఠ్యాంశాల బోధన జరిగేలా ప్రమాణాలతో కూడిన ప్రణాళికలను రూపొందించినట్లు డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. బుధవారం మండలంలోని పెదమేడపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత క్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 16 పాఠశాలలకు గాను 467 మంది విద్యార్థులకు మరియు 67 మంది టీచర్లకు మొత్తం 534 ట్యాబ్ లను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ లు సారికి ఈశ్వరరావు, దుర్గ, లెంకరత్నాకర్, దొగ్గ దేవుడు, మయూరి అప్పలనాయుడు, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జి.వెంకట్ రాజు, భాయి అప్పారావు, లచ్చిరెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వాజీ యూట్యూబ్ ఛానల్‌కు పెరిగిన ఆదరణ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : గడిచిన 26 ఏళ్లుగా నాణ్యమైన సేవలందిస్తున్న వాజీ చానల్ కొత్తగా ప్రారంభించిన యూ ట్యూబ్ చానల్‌కు కూడా ప్రేక్షకుల ఆదరణ పెరిగింది. వాజీ యూ ట్యూబ్ సబ్‌స్క్రయిబర్ల లక్కీ డ్రా విజేతలకు నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంగా జరిగింది. విజేతలకు జిల్లా క్రీడల అధికారి, ఛీఫ్ కోచ్ అప్పలనాయుడు, వాజీ ఆపరేటర్ తాండవ భువనేశ్వర రాజులు సంయుక్తంగా బహుమతులు అందచేసారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నాణ్యమైన ప్రసారాలను గడిచిన 26 సంవత్సరాలుగా అందిస్తూ వాజీ ఛానల్ ప్రజలలో మమేకమైపోయిందని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిందని అన్నారు. వినోదం, వార్తలు అందించడంతో పాటు ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ఇకపై ప్రతీ వారం సబ్‌స్క్రయిబర్ల లక్కీ డ్రా తీయడం జరుగుతుంది. ఈ రోజు వి.లలిత, జయశ్రీ, రమాదేవి, కుమార్, పద్మిని, శ్రీదేవి, దుర్గమ్మ విజేతలుగా నిలిచారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో వాజీ ప్రతినిధి కె ఆర్ కె రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ల కి ఏ అధికారముందో ముఖ్యమంత్రే చెప్పాలి : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్ర అభివృద్ధికి జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి కళ్ళు, ముక్కు,చెవులు అని చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అర్హత ఉండి పథకాలు అందుకోలేని వారి వినతిని పరిశీలించి వెంటనే అమలుకి ఆదేశాలు జారీచేసే అధికారం జిల్లా కలెక్టర్లు కి ఎందుకు ఇవ్వలేదు సమాధానం చెప్పాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రశ్నించారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంశయం లబ్ధి(బెనిఫిట్ ఆఫ్ డౌట్) లబ్ధి దారుడికి ఇచ్చి, వెంటనే ఆమోదించడానికి అధికారం జిల్లా కలెక్టర్లు కి ఇచ్చి ఉంటే అర్హులైన పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయం జరిగి ఉండేదని తెలిపారు.ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన వెంటనే లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైందని, సంక్షేమం అమలులో కలెక్టర్లే కీలకమైన పాత్ర అని చెప్పే ముఖ్యమంత్రి సచివాలయం పనితీరు పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. ప్రతి సోమవారం నిజమైన అర్హులు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయం చుట్టూ తమకు పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందటం లేదని మొరపెట్టుకుంటున్నారని, వారికి న్యాయం చేసే అధికారం ఎవ్వరికీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

తిట్టమని మాటను వెనక్కితీసుకోవాలి : ప్రభుత్వం పై వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నా, అభాండాలు వేస్తున్నా మీరు తిట్టండని, సాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల కే చెప్పడం సబబేనా అని భీశెట్టి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చెప్పిన మాటలు,పత్రికల్లో, సోషల్ మీడియాలో చూసిన వారు విస్తుపోయారని జిల్లా కలెక్టర్లు ఇప్పటికే తమ సొంత నిర్ణయాలు తీసుకోలేక ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారని, కలెక్టర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి మరింత దిగజార్చవద్దని భీశెట్టి కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా పార్టీ ప్రతినిధి తాత్రాజు రాజారావు, జిల్లా పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవితకే ట్యాబ్ లు పంపిణి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: విద్యార్థులు బంగారు భవితకే ట్యాబ్ లు పంపిణి కార్యక్రమం బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ వెంకటరావు ఆధ్వర్యంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు చేతులు మీదుగా 68 మంది ఉపాధ్యాయులకు 486 మంది 8వతరగతి విద్యార్థులుకు ట్యాబ్ లు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం. విద్యార్థులకు అమ్మ ఒడి, విద్యాదీవన ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. మంచి విద్యను అందించి విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం విద్యార్థులుపై పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్, సర్పంచులు ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-గంట్యాడ: ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు మేధోశక్తిని పెంచి తద్వారా వారి భవిష్యత్తును బంగారు మయం చేసేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని గంట్యాడ ఎంపీపీ పీరు బండి హైమావతి జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ తెలిపారు బుధవారం మండలములోని నరవ బోనంగి లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించి మరిన్ని సంక్షేమ పథకాలకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయలక్ష్మి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

వేపాడ : మండలంలోని కొండ గంగపూడిలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో హై స్కూలులో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ టేర్నింగ్ ట్యాబ్ లను గ్రామ సర్పంచ్ జి.బంగారయ్య చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఉన్నత చదులపై శ్రద్ధ పెంచుకొని బాగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మిడతాన పరదేశి నాయుడు స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్. గంగులు డి. నరసింహ మూర్తి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయాణానికి సరిపడే స్టూడెంట్ బస్సులు నడపాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: సూమారు మూడు నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడానికి బొబ్బిలి రావడానికి బస్ ప్రయాణం చేయడానికి విద్యార్థులకు సరిపడిన బస్సులు లేక ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత రోడ్డు రవాణా సంస్థ అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడిన విధంగా బస్ రూట్ లో బస్సులను అదనంగా ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా జాయింట్ కార్యదర్శి బి రవికుమార్ డిమాండ్ చేశారు. స్టూడెంట్ బస్సులో లేనందువలన సమయానికి విద్యాసంస్థలకు చేరుకోలేక, మరియు సాయంకాలం సమయంలో ఎంతో సమయం వేచి ఉన్నప్పటికీ బస్సులు రాక సమయానికి ఇంటికి చేరుకోలేక, రూటుల్లో వచ్చిన బస్సులు ప్రయాణం చేయడానికి వీలుకాని విధంగా ఫుట్ పాత్ వద్ద వేలాడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో బస్సు పాస్ కౌంటర్ కోసం ఉద్యమం చేశామని, విద్యార్థుల సంక్షేమైనా ఆలోచించి బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయడం ఆనందకరంగా ఉందని అన్నారు. అలాగే విద్యార్థులకు సరిపడా స్టూడెంట్ బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సంక్షేమాన్ని ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. లేని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు హరి, నాయుడు,కార్తీక్,వికాస్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీచే విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ప్రారంభం

విశాలాంధ్ర -తెర్లాం: బాడంగి, తెర్లాం మండలాలలో విశాలాంధ్ర క్యాలండర్ ప్రారంభించడం జరిగింది. తెర్లాం ఎంపీపీ కార్యాలయం ముందు బుధవారం తెర్లాం విశాలాంధ్ర రిపోర్టర్ సింహాచలం విశాలాంధ్ర క్యాలెండర్ ను ఎంపీపీ ప్రతినిధి నర్సిపల్లి బాబ్జి, జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు తాసిల్దార్ డోల. రాజేశ్వరరావు, ఎంఈఓ జే. త్రినాద్‌రావు, ఎస్సై రమేష్ నాయుడు మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి 2023 విశాలాంధ్ర కేలండర్ ను ప్రారంభించారు.

నూట్రిషన్ ఫుడ్ ను అందించాలి

విశాలాంధ్ర-గరివిడి : ఈరోజు స్థానిక గరివిడి మండల సమైక్య కార్యాలయంలో జరిగిన ఘరివిడి మేరకమూర్ధం, చర్ల మండలంలో గల సీడ్ క్యాపిటల్ సీడ్ క్యాపిటల్ క్రింద రుణాలు తీసుకున్న మహిళ సంఘ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఏపీ డి కే. సావిత్రి హాజరై మహిళా సంఘ సభ్యులు ఆహార ఉత్పత్తులు తయారీ పై దృష్టి సారించి ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేశారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తుల తయారు చేసి న్యూట్రిషన్ ఫుడ్ ను అందించాలని తెలియజేశారు ఏపీ ఫుడ్ కార్పొరేషన్ నుండి ప్రతినిధిగా వచ్చిన ఎన్ జ్యోత్స్న మాట్లాడుతూ.. ఎన్ ఆర్ ఎల్ ఎం (నేషనల్ రూరల్ లివ్లీ హుడ్ మిషన్) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఆహార ఉత్పత్తుల తయారీ నిమిత్తం ఇస్తున్న సీడ్ క్యాపిటల్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమనికి డి. పి. ఎం. ఎల్. ఏచ్. జయశ్రీ. గరివిడి క్లస్టర్ ఏరియా కో ఆర్డీనెటర్ జి. సీతారాంయ్. ఎస్ వీ ఈ పి ఏ పి ఏం. ఏ పద్మ. ఈ పి ఓ ఏ పి ఏం జి. విజయలక్ష్మి గరివిడి మండలం ఏ పి ఏం ఎల్. పద్మ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ నందిగాం పంచాయతీ సందర్శన



విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం మండలం లో నందిగామ, గ్రామ పంచాయతీని పంచాయితీ రాజ్ గ్రామీనాబివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాల కృష్ణ ద్వివేది సందర్శించారు. గ్రామ సర్పంచ్ గరే మురళీ మోహన్ ప్రిన్సిపల్ సెక్రటరీ కు గ్రామా అబివృద్ధి చూపిస్తూ అన్ని విభాగాల గురించి వివరించారు. అయన గ్రామంలో గల ఎస్ డబ్ల్యు పిసి షెడ్ ను పరిశీలించి అన్ని పేరా మెటర్స్‌తో ఎస్ డబ్ల్యు పిసి సెంటర్ ను నడువుతున్నారని సంతృప్తి పొందుతూ సర్పంచ్ గరే మురళీ మోహన్ ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి బంగారయ్య, డిఆర్డిఎ పి డి కళ్యాణ్ చక్రవర్తి, ఫై డి డ్వామ, ఉమా పరమేశ్వరి, డిపి ఒ నిర్మలాదేవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

సచివాలయం సందర్శించిన ద్వివేది

విశాలాంధ్ర -డెంకాడ: బుధవారం . పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మండలంలోని పెద్ద తాడివాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డెంకాడ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం తరఫున ఆయనను గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల పదోన్నతుల విషయమై వారిని కోరగా త్వరలోనే పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు ఇవ్వడం జరుగుతుందని ద్వివేది తెలిపారు. అదేవిధంగా గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు డ్రాయింగ్ పవర్స్ కూడా ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికే సీఎం పెద్దపీట

విశాలాంధ్ర -జామి: రాష్ట్రం లో విద్యాభివృద్ధికే ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పెద్ద పీఠ వేస్తూ, అభివృద్ధికి సంభందించి పథకాల అమలుకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని జెడ్‌పిటిసి గొర్లె సరయు అన్నారు. బుధవారం జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను, విద్యపట్ల ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ట్యాబ్‌ల వినియోగంపై ఎంఇవో జయశ్రీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేయడం జరిగిందన్నారు.

అకట్టుకున్న తహశీల్దార్ ప్రసంగం..

కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ జి.హేమంత్ కుమార్ విద్యార్థులనుద్దేశించి చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల తీరు, విద్యార్థుల పరిస్థితిని, నేటి ప్రభుత్వంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్రమంలో ఎంపిపి ఎన్.అరుణ, వైస్ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, ఎంపిడివో ఎం.సతీష్, జామి సర్పంచ్ చిప్పాడ లక్ష్మితోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

గూడ్స్ రైలు ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-బెలగాం : గూడ్స్ రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పార్వతీపురం రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ రత్న కుమార్ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన నత్తి రోషన్ జోష్(22) బీహార్ రాష్ట్రం బాగల్పూర్ గ్రామంలో త్రిబుల్ ఐటీ చదువుతున్నాడు. క్రిస్మస్ పండక్కు స్వగ్రామానికి వచ్చాడు. సాయంత్రం నడవడం అలవాటు. ఆశ్రమంలో బుధవారం రాత్రి నడుచుకుంటూ జనహిత స్కూల్ వెనుక రైలు పట్టాలు దాటుతుండగా సీతానగరం వైపు నుంచి వస్తున్న ఎస్ఎంఈబి గూడ్స్ రైలు ప్రమాదవశాత్తు ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బుధవారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అందచేశారు. విజయనగరం రైల్వే ఎస్ఐ రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట గ్రామం వద్ద రాష్ట్రీయ రహదారిపై ప్రమాదవశాత్తా మధ్యం మత్తులో ఉండి రోడ్డు పక్కనగల కల్వర్టులో పడి యువకుడు మృత్యువాత పడ్డాడని ఎస్ఐ నీలకంఠం చెప్పారు.మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన నిడగంటి గౌరు (35) ఈకల్వర్టు క్రింద పడివున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ ఐ నీలకంఠం తన సిబ్బందితో విచ్చేసి పరిశీలించి చూడగా మృతి చెంది ఉన్నాడని నిర్ధారణ చేశారు. మృతుని జేబులో ఆధార్ కార్డు ఉండటంతో దానిలో అడ్రస్ ప్రకారం బందులకు సమాచారం అందజేసారు. వారు సంఘటన స్థలానికి చేరుకున్న వెంటనే వారి సమక్షంలో శవ పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కవల పిల్లలున్నారు.

కలెక్టర్ ను కలసిన కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర- పార్వతీపురం: కుమ్మరి శాలివాహన కమిటీ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, కమిటీ సభ్యులు కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి దుస్సాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు , సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే కుమ్మరి, శాలివాహన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉరిటి యాదవ్, ఉమ్మిడాలపు రాంబాబు, దేవవరపు వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి ఎస్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి

విశాలాంధ్ర-కొమరాడ: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ సక్రమంగా అందాలని మాజీ ఉపముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. బుధవారం సాయంత్రం కొమరాడ మండలం , కళ్ళికోట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాముల పుష్ప శ్రీవాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న అనేక సమస్యలు ఉండడంతో అధికారులు ఎ పార్టీలకు కులమత బేధాలు లేకుండా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్ పర్సన్ మరిసిర్ల బాపూజీ నాయుడు ఎంపీపీ శెట్టి శ్యామల ,జడ్పిటిసి సభ్యులు ద్వారపురెడ్డి లక్ష్మి కళ్లికోట సర్పంచ్ దత్తి మురళీ, రెండవ వైష్ ఎంపీపీ, శరత్, శరత్ బాబు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో అప్పారావు గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ నవీన్ గృహ నిర్మాణ శాఖ ఏఈ , అధికారులు, వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన్ నాయుడు సీనియర్ నాయ కులు శెట్టి మధుసూదన్ రావు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ జగనన్న శాస్వత భూ హక్కు పత్రాలు పంపిణీ...

కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం నూతన భూముల రీసర్వే అనంతరం మంజూరు చేసిన వైఎస్సార్ శాస్వత భూహక్కు పాస్ పుస్తకాలు ను కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో డ్రోన్ లద్వారా రీసర్వే పూర్తి చేసిన రైతులు 1363 మంది కి వైఎస్సార్ శాస్వత భూహక్కు పాస్ పుస్తకాలు మంజూరుచేశామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీసర్వే అనంతరం అందరికీ శాస్వత హక్కు పత్రాలను అందించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లు ఆర్. రమేష్ కుమార్ ,రాధాకృష్ణ , విఆర్వో మహిపతి ,రెవిన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

తెలుగుదేశంతోనే గిరిజన అభివృద్ధి ...

అరుకు పార్లమెంట్ పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు గిరిజనులను అభివృద్ధి పథలో నడిపించారని అరుకు పార్లమెంట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో గల గిరిజన గ్రామాలలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. టీడీపీ హయాంలో గిరి గోరుముద్దలు, పిల్లలకు పౌష్టికాహారం కొరకు ఫుడ్ బాస్కెట్లు, గర్భిణీలకు వసతి గృహం, ప్రసవం అయిన గిరిజన మహిళలకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వాహనాలు సమకూర్చి వారి ఇంటి వద్దకే క్షేమంగా తీసుకువెళ్లి, ఖర్చులకు డబ్బులు ఇచ్చి, బేబీ కిట్స్ అందించి క్షేమంగా ఇంటికి చేర్చేవారని అన్నారు.గిరిజనుల వారి సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన వారికి ఐటిడిఏ లో భోజనం పెట్టి, బస్ చార్జీలకు డబ్బులు ఇచ్చి, వారి సమస్యలను విని వాటిని పరిష్కరించేవారని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండేవని చెప్పారు. ఇప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మూడున్నర సంవత్సరాలలో గిరిజనులకు లబ్ధి చేకూర్చే పథకాలన్నీ కొనుమరుగయ్యాయని, ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు, గిరిజనులను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని పాచిపెంట మండలంలో రాయగుడ్డివలస పంచాయతీ సరాయువలస, భీమందొరవలస, పనుకువలస తాడూరు పంచాయతీ శివలింగపురం, రెల్లపాడు, పూడి కేరంగి పంచాయతీ నందేదువలస, పనుకువలస, కోదువలస గిరిజన గ్రామాలలో లి"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజనులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని వారి సమస్యలను తెలిపారు. అనంతరం నంద్యాల గిరిజన వారపు సంతలో అన్న క్యాంటీన్ ద్వారా గిరిజనులకు ఉచితంగా ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ గూడెం యుగంధర్, మాజీ ఎంపిటిసి ముఖి సూర్యనారాయణ తదితర్లు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ పై ఏపీ షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-సీతంపేట : సీతంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ఆదివాసి ఆడబిడ్డపై లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని బాధితురాలు పోలీసు ఉన్నతాధికారుల కు ఐటీడీఏ అధికారులకు తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినప్పటికీ బాధిత మహిళకు న్యాయం జరగకపోవడంతో ఏపీ షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ కుంభ రవి బాబుకు దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ ఇండియా ఆదివాసి జేఏసీ నాయకులు పాలక పురుషోత్తం, బిడ్డిక ఉమామహేశ్వరరావు ఎస్టీ కమిషన్ చైర్మన్ కు బాధ్యత ఆదివాసి మహిళకు తక్షణమే న్యాయం చేకూర్చాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో సింహాచలం, నిమ్మక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రాఘవ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మన్యం జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతిరెడ్డి రాఘవ కుమార్ నియమితులయ్యారు. బుధవారం విశాఖపట్నంలో రాష్ట్ర వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం సమావేశమును నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర సంఘం రాఘవకుమార్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించి సత్కరించారు. జిల్లా అధ్యక్షులుగా గులిపల్లి అప్పలనాయుడు నియమించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ద్రోణం రాజు శ్రీనివాస్ రావు, రాష్ట్ర వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొనతల శ్రీనివాసరావు, కొప్పుల ఈశ్వరరావు తో పాటు సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అభివృద్ధికి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

జిల్లాలో రైస్‌మిల్లర్ల దోపిడీని అరికట్టాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-బెలగాం : జిల్లాలో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో కూడిన ప్రతినిధి బృందం బుధవారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వెంకట్రావుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో ఖరీఫ్ సీజన్లో వాతావరణం అనుగ్రహించడంతో వరి పంట రైతుల చేతికి అందిందని, ఈ సమయంలోనే గత అక్టోబర్ చివర నుంచి కలెక్టర్, వారి యంత్రాంగం ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర రైతుకు అందిస్తామని ఆర్.బి.కె కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. తీరా చూస్తే ఆచరణలో రైస్ మిల్లర్ల దోపిడీకి అవధులు లేకుండా పోయాయని ఈ సందర్భంగా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పంట బాగున్నప్పటికీ మంచి ధాన్యం అమ్ముతున్నప్పటికీ క్వింటా ధాన్యానికి ఐదు కేజీలు అదనంగా ఇమ్మని లేదా సరిపడా డబ్బులు రైతు నుండి మిల్లరు ఇచ్చిన బ్యాంక్ అకౌంట్లకు ఫోన్ పే చేయమని రైస్ మిల్లర్లు హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు. అన్లోడింగ్ చార్జీ హమాలీల పేరుతో బస్తాకు పది రూపాయలు రైతుల వద్ద బలవంతంగా ముక్కు పిండి వసూలు చేస్తున్నారుని, అన్లోడ్ సమయంలో మిల్లర్లు బస్తాలను దింపుకోరని వాహన దారుడుతో రైతులకు ఆందోళన కలిగిస్తున్నారన్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో రైతులు డబ్బులు చెల్లించవలసి వస్తుందని లేకపోతే ట్రాక్టర్ పెట్టమని వాహనదారుడు తెలుపుతున్నాడని వివరించారు. జిల్లాలో ఉన్న ఆర్.బి.కె కేంద్రాలు కూడా మిల్లర్లకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని కావున తక్షణమే పై అంశాలపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న మిల్లర్లపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని దోపిడీ నుండి రైతులను కాపాడాలని కలెక్టర్ కు సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. సూరయ్య, గిరిజన నాయకులు పువ్వల ప్రసాద్, దళిత హక్కుల పోరాట సంఘం నాయకులు గుజ్జ జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మండలం సంబంధించిన విశాలాంధ్ర క్యాలెండర్ ను బుధవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ విశాలాంధ్ర ప్రజాపక్షం పత్రికని ముఖ్యంగా కార్మికుల సమస్యలపై ప్రజా సమస్యలపై నిత్యం అధికారులకు తెలియజేస్తూ ప్రజల మనలను పొందుతుంది అన్నారు. భవిష్యత్తులో విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మజ్జి చంద్రశేఖర రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్ , విశాలాంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మంతిని రమేష్, బెల్గాం రిపోర్టర్ సాలాపు అనంతరావు తో పాటు పలువురు వైయస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్యూటీ డిఎం&హెచ్‌ఓగా మంతిని వినోద్‌కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారిగా(డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ) రేగిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మంతిని వినోద్ కుమార్ నియమితులయ్యారు.ఇంతవరకు ఇక్కడ ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారిగా పనిచేసిన డాక్టరు దుర్గా కల్యాణికి అగనం పూడి బదిలీ అయింది. కొత్తగాబాధ్యతలు తీసుకున్న డాక్టరు వినోద్ కుమార్ వెంటనే ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్యంజిల్లాలో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో మెరుగైనవైద్యచికిత్సలు, సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ జిల్లా అధికారుల సూచనలు మేరకు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పలువురు వైద్యులు,సిబ్బంది వినోద్ ను కలిసి అభినందనలు తెలిపారు.

ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగారాన్ని విక్రయించొద్దు

రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్



విశాలాంధ్ర-సీతానగరం: లచ్చయ్యపేట వద్ద ఉన్న ఎన్ సి ఎస్ చక్కెర కర్మా గారాన్ని అమ్మవద్దని, ఈ కర్మాగారాన్ని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు.బుదవారం కర్మాగారానికి ఎదురుగా ధాత్రి రియల్ ఎస్టేట్ లోరౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని నడపాలని చెరకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. ఈఫ్యాక్టరీ దుస్థితికి యాజమాన్యంతోపాటు,గత చంద్రబాబు,నేటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమే కారణమన్నారు. ప్రభుత్వాల విధానాలు వల్ల బొబ్బిలి,సీతానగరంలోగల రెండు ఫ్యాక్టరీలు పరిధిలో రైతులను,కార్మికులను మోసంచేసి రెండు ఫ్యాక్టరీలను మూసివేయడం దారుణమన్నారు. విజయనగరం జిల్లా రైతు సంఘం కార్యదర్శి బుద్ధవరపు రాంబాబు మాట్లాడుతూ పాలకులు మాది రైతు ప్రభుత్వమని, రైతులపక్షపాతని, ఊదరగొడుతున్న ప్రభుత్వాలు నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే లచ్చయ్య పేట చక్కెర కర్మాగారాన్ని రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని డిమాండ్ చేసారు. కర్మాగారాన్ని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని డిమాండ్ చేస్తూ జనవరి 2న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు, కార్మికులతో ధర్నా చేస్తామని రౌండ్ టేబుల్‌లో వారంతా తీర్మానం చేసారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రెడ్డి లక్షుము నాయుడు, ప్రజా సంఘాలనాయకులు లక్ష్మణ, రైతు కూలీ సంఘం వెలగాడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలి : మురళీధర్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: జిల్లా కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సమీపంలోని 5.20 ఎకరాల వైశాల్యంలో రెగ్యులర్ నిధులు అంచనా విలువ సుమారు రూ.49.26 కోట్లతో నిర్మించనున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి స్థలాన్ని బుధవారంకలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ భవనాలను, వసతుల వివరాలను ఏ పి ఎమ్ ఎస్ ఐ డి సి అధికారులు మ్యాప్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్నందున సూపర్ స్పెషాలిటీ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. నిధులు కేటాయించినందున 50 పడకల నిర్మాణానికి అవసరమైన టెండర్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిని నిశితంగా పరిశీలించారు. వసతులను అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రి భవన మరమ్మత్తులకు, ఆధునీకరణ పనులు ప్రతిపాదనలు పంపించామని ఎమ్ డి దృష్టికి కలెక్టర్ తీసుకు వెళ్లగా అనుమతులు మంజూరు చేస్తామని ప్రతిపాదిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు చీటీలు పంపించి వైద్యం చేయించే విధానం ఉండరాదని ఆసుపత్రి సూపరిండెంట్ డా, వాగ్దేవికి సూచించారు.

మెడికల్ కళాశాలకు స్థల పరిశీలన............

గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలోని వై ఎస్ ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం దగ్గర మెడికల్ కళాశాల నిర్మాణానికి ఏపిఎంఎస్ ఐడి ఎండి మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంయుక్తంగా స్థల పరిశీలన చేశారు. ఉద్యాన వన విశ్వవిద్యాలయానికి సంబంధించిన స్థలం, మెడికల్ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. మెడికల్ కళాశాలకు ప్రతిపాదించిన స్థలం చాలా అనుకూలంగా, ప్రశాంత వాతావరణంలో ఉందని, అవసరమైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సిద్ధం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, ఆర్డీఓ కె.హేమలత, ఏపీ ఎంఎస్ ఐడీసీ సూపరిండెంట్ ఇంజనీర్ శివకుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సత్యప్రభాకర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసన్న కుమార్, తాసిల్దార్ రఫీ జాన్, రెవెన్యూ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

50 మంది విభిన్న ప్రతిభావంతులకు రగ్గులు, దుప్పట్లు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : పట్టణం లోని కంటోన్మెంట్ శ్రీ వెంకటేశ్వర రాయల్ అపార్ట్మెంట్ లో బుధవారం అపార్ట్ మెంట్ వాసులు 50మంది విభిన్న ప్రతిభా వంతులకు రగ్గులు, బిస్కట్స్, పండ్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా అపార్ట్మెంట్ సమన్వయ కర్త కె.విజయరామ కృష్ణ మాట్లాడుతూ ప్రతి నెలా అపార్ట్మెంట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ వివిధ వర్గాల వారికి నిత్యం అన్ని విధాలుగా ఆర్థిక సహాయ సహాకారాలు అందిస్తూ వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అందులో భాగంగా చలి తీవ్రతలు పెరుగుతు న్నందున విభిన్నప్రతిభావంతులకు అవసరమైన రగ్గులు పంపిణీ చేయడం ఆనందం గా ఉందని ఇందుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ వేణు,వైస్ ప్రెసిడెంట్ సాయి, సెక్రటరీ కాంతారావు సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మహత్యయత్నం

విశాలాంధ్ర-బెలగాం: భార్య, మామ మందలించారని భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం డోకిశీల గ్రామానికి చెందిన నందివాడ శ్రీను తాగుడుకు బానిసగా మారాడు. చాలాసార్లు మందలించారు. ఈ క్రమంలో బుధవారం పూర్తిగా తాగివెంకటరాయుడుపేటలో ఉన్న తన అత్తవారింటికి వెళ్లగా భార్య, మామలు ఆగ్రహం వ్యక్తం చేసి కొట్టడంతో మనస్థాపం చెందిన శ్రీను గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్నేహి తులు స్పందించి ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యకు పెద్దపీట వేస్తున్న జగన్ ప్రభుత్వం

మండలంలో 521ట్యాబుల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యా దీవెన, అమ్మఒడి వంటి సంక్షేమ పథకాలకు ప్రవేశపెట్టి నేడు ప్రతీఒక్కవిద్యార్థికి ఆన్లైన్ విద్యా విధానం నేర్చుకోవాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో 8వ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబులని అందజేస్తున్నామని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.బుదవారం మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలపరిధిలోని విద్యార్థులకు ట్యాబులపంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ప్రతీవిద్యార్థి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడి చదువుకోవాలని కోరారు.బూర్జ విద్యార్థులకు57, టీచర్లకు 10, గాదెలవలస విద్యార్థులకు 72, టీచర్స్ కు 13, ఆర్ వెంకంపేట విద్యార్థులకు15, టీచర్స్ కు 5, మరిపివలస విధ్యార్థులకు 27, టీచర్స్ కు 5, నిడగల్లు విద్యార్థులకు 47, టీచర్స్ కు10, సీతానగరంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 83, టీచర్స్ కు11, జోగమ్మపేట కేజీబీవీ విధ్యార్థులకు 41, జోగమ్మపేట ప్రతిభా పాటశాల విద్యార్థులకు 45, టీచర్స్ కు3, ఏపీ బాలయోగి గురుకులం పాటశాల విద్యార్థులకు 75, టీచర్స్ కు 2 ట్యాబులు అందజేసారు.మండలంలో 462మంది విద్యార్థులకు, 59మంది ఉపాధ్యాయులకు ట్యాబులు అందజేసినట్లు మండల విద్యాశాఖాధికారి సూరి దేముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాకాడ నాగేశ్వరరావు, ఎంపిపి బలగ రవనమ్మ, జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, సర్పంచ్ గుజ్జల దాసు, ఎంపిటిసి చిన్నం నాయుడు,హెచ్ ఎంలు మీసాల సన్యాసి రావు, ఇల్లా ప్రసన్నలక్ష్మి, మరడాన శివున్నాయుడు, మూడడ్ల శంకర రావు, యర్రా సుధాకర్, మచ్చ భాస్కర రావులతో పాటు మండల పరిధిలోని ప్రజా ప్రతినిదులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని నవరత్నాల ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం మండలం తుంకి బిత్రపాడు గ్రామాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి గల సమస్యలను పరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్ గారిని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్నారు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామం ఎంపీటీసీ సభ్యులు వాటిక సత్యవతి, సర్పంచ్ ఎర్రపు దొర,, గ్రామ వైసీపీ నాయకులు గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గ్రామంలో గల పెద్ద వీది వద్దనుంచి ప్రారంభించి మిగతా వీదులు మీదుగా గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వైస్ చైర్మన్ సిద్ధ జగన్నాధ రావు, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫించన్లు తొలగింపు అన్యాయం

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్:సామాజిక పింఛన్ల తొలగింపు నిమిత్తం నోటీసులు జారీచేస్తున్న వైకాపా తీరును జనసేన నాయకులు గురాన అయ్యలు వ్యతిరేకించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రతినెలా ఇచ్చే పింఛన్లను తగ్గించుకొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పేదలను ఇబ్బందుల పాలుజేసే విధంగా వుందన్నారు. తొలగించేందుకు చూపించిన కారణాలు కూడా సహేతుకంగా లేవన్నారు.విద్యుత్ బిల్లు పెరిగిందనో, ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనే రద్దుచేయాలని చూడటం విచిత్రంగా ఉంద న్నాను..అలాగే సచివాలయాల్లో పనిచేసే వలం టీర్లను పార్టీ కార్యకర్తలుగా రాజకీయ ప్రయో జనాలకు వైకాపా ప్రభుత్వం ఉపయోగించు కుంటోందని ఆరోపించారు.వలంటీర్లతో వైసీపీ సమావేశాలు నిర్వహించడం దారుణమన్నారు.

సంక్షేమం పేరుతో వైసీపీ దోపిడీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సంక్షేమం పేరు చెప్పి ప్రజలను వైసీపీ ప్రభుత్వం దోచుకుంటోందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆరోపించారు. శృంగవరపుకోట మండలం, గవరపాలెం గ్రామంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. అకాల వర్షాలు పడడం వల్ల రైతులు తాము పడుతున్న సమస్యలను, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఇబ్బందులు, బాధలను వివరించారు. ఈ ప్రభుత్వం, అధికారులు సకాలంలో పరిహారం చెల్లించడం లేదని చెప్పారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, సీనియర్ నాయకులు కె.మల్లీశ్వరరావు, క్లస్టర్ కోఆర్డినేటర్ ఇందుకూరు శ్రీనివాసరాజు, బీశెట్టి అరుణ, నాయకులు ఆదారి సూరి అప్పారావు, తూర్పాటి ఆదిబాబు, అల్లూరి సత్తిబాబు రాజు, వెంటకోట రమణ బాబు, విశ్వేశ్వరరావు (శివ), ఐటీడీపీ రాష్ట్ర సెక్రెటరీ సి.హెచ్. కిరణ్, విశాఖపట్నం ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనువాసురావు, గవరపాలెం కార్యకర్తలు, నాయకులు, యువత కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని మండలంలో వెలగవలస పంచాయతీ పిండిలోవ గిరిజన గ్రామంలో సమరసత ఫౌండేషన్ సౌజన్యంతో ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి బుధ వారం భూమి పూజ చేసి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వెలగవలస పంచాయతీ సర్పంచ్ మెల్లక దాలమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ భీమవరపు కృష్ణమూర్తి, సర్పంచ్ మడక కృష్ణవేణి, మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం, సమరసత ఫౌండేషన్ సభ్యులు ఎంద్రాపు చిన్న రామినాయుడు, సాంస్కృతిక ప్రముఖులు కే చింతామణి, వెంకయ్య, సీతన్న, ధర్మ ప్రచారక్ డి సురేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామీణ పిండిలో ఆలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని ధర్మము, నీతి, నిజాయితీ, మంచి అన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.

గుమ్మడిగూడ బిటి రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-కురుపాం: మాజీ ఉప ముఖ్యమంత్రి ,కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి నూతనంగా మంజూరైన పిఎంజిఎస్ వై రహదారి నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. మండలంలో పి.ఎం.జి.ఎస్.వై. ఇన్సెంటివ్ గ్రాంట్ ద్వారా 65 లక్షలతో మంజూరైన " మూలిగూడ రోడ్డు నుండి గుమ్మిడిగూడ వరకు 3.8కిలోమీటర్లు బి.టీ రహదారి అభివృద్ధి పనిని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శత్రుచర్ల. పరిక్షిత్ రాజు ఎంపీపీ శెట్టి. పద్మావతి ,జడ్పీటీసీ సుజాత ,గుమ్మడి గూడ సర్పంచ్ శెట్టి. సురేష్ ,ఎంపీటీసీలు బంగారు నాయుడు , వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు ,మాజీ జడ్పీటీసీ అంధవరపు. కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

జోరుగా డ్రగ్స్ వ్యాపారం- మత్తుకు బానిసౌతునన యువత

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విజయనగరం కలెక్టరేట్లో డిఆర్ఓ గణపతి రావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు రాజన రమణ మాట్లాడుతూ నేను అధికారంలోకి రాగానే మద్యపానం నిషేధం చేస్తామని పలికినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి అడ్రస్ అనేక రకాల మత్తు పదార్థాలు వినియోగ కేంద్రంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మారింది కళాశాలను స్కూల్స్ ని ఆసరాగా తీసుకొని మత్తు పదార్థాలు అమ్ముతూ విద్యార్థులను విద్యార్థుల యువతను మత్తు పదార్థాలకు బానిసలు చేస్తూ వారి యొక్క జీవితాలతో ఆడుకోవడం చాలా బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగ ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వంశీ కుమార్, అరుణ్ కుమార్, అనీల్,నాయుడు,నవీన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

టీకా నిర్వహణ కార్డులను పరిశీలించిన డీఐఓ

విశాలాంధ్ర-బెలగాం : మునిసిపాలిటీ లోని 27, 28 వార్డుల్లో నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. టీకా నిర్వహణ కార్డులను పరిశీలించి సంబంధిత ఆర్.సి.హెచ్ పోర్టల్ లో యధావిధిగా ఆన్లైన్ నమోదుచేయాలని సిబ్బందికి సూచించారు. స్థానిక సచివాలయంలో సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పాల్గొని సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు కోవిడ్ కు సంబందించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం 24వ వార్డుకు సంబందించిన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. 23వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో 15 నుండి 30వ వార్డు వరకు చెందిన అంగన్వాడీ సిబ్బందికి నిర్వ హించిన సమావేశంలో పాల్గొని పలు కార్యక్రమాలపై వివరించి సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి జగన్ విద్యారంగానికి వేలకోట్ల నిధులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలోని పేరిపి, కర్లాం, పి.కె. పాలవలస, దేవర పొది లాం స్కూల్ లో విద్యారంగంలో దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని చీపురుపల్లి మండల అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి సభ్యురాలు వలిరెడ్డి శిరీష, మండల పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు అన్నారు. సోమవారం మండలం మెట్టపల్లి, పెద నడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండలపార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,సర్పంచ్, ఎంపీటీసీలు, అధికారుల శ్రీనుబాబు బాణానశ్రీను, చింతాడ చందరావు,కోరాడ పృథ్వి, రెల్లి అప్పలనాయుడు, బైరెడ్డి సత్యవతి, బాణానరమణ, కర్ణపు సన్యాసప్పుడు, కోరాడ నారాయణరావు, చింతాడ లక్ష్మణ, పెద్ది గోవింద, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘన

ఎంపిటిసి మోడల్ స్కూల్ చైర్మన్ ఆవేదన

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో పెదమేడపల్లి మోడల్ స్కూల్లో బుధవా రం జరిగిన 8వతరగతీ విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం నకు ప్రొటోకాల్ ఉల్లంఘన చేయడంతో స్థానిక ఎంపిటిసి రెడ్డి ఎర్రినాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్రికాసమావేశం ఏర్పాటు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమంనకు ఆహ్వానించకపోవడం అవమానంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రతిపక్ష నేతలను కూడా ఎంతో ఆప్యాయంగా అభిమానించే వ్యక్తి మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అని,ఆయన కార్యక్రమంలో వుంటుండగా ప్రోటోకాల్ ఉల్లంఘన జరగడం, స్థానిక నేతలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని పాఠశాల యాజమాన్యం, అధికా రులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతానని ఆయన చెప్పారు. రాజకీయాలకుఅతీతంగావిద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్థానిక నేతలను కలుపుకొని ముందుకు సాగడం మంచిదని స్కూల్ కమిటీ చైర్మన్ జి వెంకటరాజు అన్నారు.కార్యక్రమంజరగడానికి అరగంట ముందు పాఠశాల యాజమాన్యం చెప్పడం జరిగిందని ఆయన సమావేశంలో తెలిపారు.భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రోగులకు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-భామిని: కాట్రగడ్డ(బి)లో వైద్యం శిబిరం. భామిని. కాట్రగడ్డ (బి) గ్రామంలో ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు చేపట్టారు. బత్తిలి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కాట్రగడ్డ (బి) గ్రామంలో వైద్యధికారి కొండపల్లి రవీందర్ ఆధ్వర్యంలో బుధ వారం ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సందర్శించి గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య శాఖ ఆదేశాలు మేరకు ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్ తో ఇంటింటికీ వైద్య సేవల అందించారు. కరోనా పై అప్రమత్తంగా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక రోగులకు 104 సిబ్బంది మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యధికారి శంకరరావు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ సర్కార్‌ని ప్రజలంతా ఆశీర్వదించండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: సంక్షేమం,అభివృద్ధి తన రెండు కళ్ళుగా భావిస్తూ కుల,మత, పార్టీలు బేధంలేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉంటూ ఆశీర్వదించాలని కోరారు. బుధవారం 2వ సచివాలయ పరిధిలో గల 07వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం వార్డులో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను లబ్దిదారులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులు ఎమ్మెల్యే శంబంగి దృష్టికి పలు సమస్యలు తీసుకురావడంతో దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి,మండల పార్టీ అధ్యకులు శంబంగి వేణుగోపాలనాయుడు,వార్డు కౌన్సిలర్ దిబ్బ సునీత,మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు,వార్డు కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,కో-ఆప్షన్ సభ్యులు,పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వి.ఆర్ శంకర్ చీలా కు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-డెంకాడ: ఐ.ఐ.టి ఖరగ్‌పూర్, కర్టిన్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), ఎం.వి.జి.ఆర్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ వి.ఆర్ శంకర్ చీలాకు "సస్టైన బిలిటీ అసెస్మెంట్ ఆఫ్ వేస్ట్ ట్రీట్మెంట్ సిస్టమ్స్-యాన్ ఇండియన్ కేస్ స్టడీ"పై చేసిన కృషికి సంయుక్త డాక్టరల్ డిగ్రీని ప్రదానం చేశాయి. విశాఖపట్నం స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ వైపు పరివర్తనను వేగవంతం చేయడానికి వేస్ట్ ట్రీట్మెంట్ టెక్నాలజీల స్థిరత్వ పనితీరును అంచనా వేయడంపై పరిశోధన దృష్టి సారించారు. స్వల్పకాలిక లక్ష్యాల (మూడేళ్లు) అభివృద్ధితో, మౌలిక సదుపాయాలు, సామర్థ్య నిర్మాణ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ్ భారత్ మిషన్ 2.0 లక్ష్యాలను సాధించవచ్చు.కాపులుప్పాడలోని డంపింగ్ యార్డ్‌లో 15మెగావాట్ వ్యర్థాల నుండి శక్తికి శక్తినిచ్చే ప్లాంట్, 50-టన్నుల బయో-గ్యాస్ ప్లాంట్ 40-టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ నగరం అంతటా మూడు 50-టన్నుల కంపోస్ట్ ప్లాంట్‌లను నిర్వహిస్తోంది.డా. వి.ఆర్ శంకర్ చీలా, ప్రస్తుతం విజయ నగరం ఎం.వి.జి. ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డ్యూయల్ డాక్టోరల్ డిగ్రీ ప్రదానం లో,సివిల్ ఇంజ నీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పర్యావరణ స్థిరత్వం మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించారు.

మిమిక్రీ సృజనాత్మక కళ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : మిమిక్రీ సృజనాత్మక కళ అని ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, వెంట్రిలాక్విస్ట్ శ్రీనివాసపండిట్ పేర్కొన్నారు. నేరెళ్ల వేణుమాధవ్ జయంతిని పురస్కరించుకుని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 పూర్వ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కొత్త అగ్రహారంలోని గీతాంజలి పాఠశాలలో ప్రపంచ మిమిక్రీ దినోత్స వ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ మిమిక్రీ కళకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఘనత వేణుమాధవ్‌దే అని అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లికి చెందిన మిమిక్రీ కళాకారుడు కృష్ణ, పాలకొండకు చెందిన మిమిక్రీ కళాకారుడు రాంబాబు తమ కళతో అలరించారు. అనంతరం మిమిక్రీ కళాకారులను తెలుగుదేశంపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఐవిపి రాజు, అలయన్స్ క్లబ్ నాయకులు గురుప్రసాద్, సుభద్రాదేవి, గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీనివాసరావులు ఘనంగా సత్కరించారు.

సీతంపేట పోలీస్ స్టేషన్లో వాహనాలు వేలం

విశాలాంధ్ర-సీతంపేట : సీతంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ నాటుసారా తరలింపు కేసులో పట్టుబడ్డ వాహనాలను బుధవారం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ ఆర్ సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలు వేలం నిర్వహించగా రూ 9000 ధరకు వరకు పల్సర్ వాహనం బిడ్డక నాగేశ్వరరావు వేలంలో దక్కించుకున్నారు బజాజ్ ప్లాటినం బైక్ 17 వేల రూపాయల ధరకు వేలంలో సవర మహేష్ దక్కించుకున్నారు ఆటోలను ఎవరు వేలంలో పాడకపోవడంతో అవి అదే విధంగా ఉన్నాయని ఎస్ఐ నీలకంటరావు పత్రిక ప్రకటనలో తెలిపారు.

వరి నూర్పు చేస్తుండగా విరిగిన ఫ్యాన్ రెక్క తగిలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, తిమిడి పంచాయతీ శివారు వేచలపూడి గ్రామంలో మంగళవారం రాత్రి వరి కుప్ప నూర్పు చేస్తుండగా విరిగిన ఫ్యాన్ రెక్క (పంకా) తగిలి గేదెల శ్రీకాంత్ (30) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్.కోట ఎస్.ఐ బుధవారం అందించిన వివరాలిలా ఉన్నాయి. ఎస్.కోట మండలంలోని సంతగయిరమ్మపేట పంచాయతీ దొగ్గపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ వేచలపూడి గ్రామంలో వరి నూర్పు పనికి వెళ్ళాడు. నూర్పు చేస్తుండగా ఫ్యాన్ రెక్క తగలడంతో గాయపడ్డాడని, ఎస్.కోట సీహెచ్సీకి తరలించి చికిత్స చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. కాగా మృతుని తల్లి త్రివేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

వైద్య రంగానికి వెన్నెతెచ్చిన డాక్టర్ తారకేశ్వరరావు

విశాలాంధ్ర-గజపతినగరం : వైద్యరంగంలో రోజురోజుకు వస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞా నాన్ని అందిపుచ్చుకొని డాక్టర్ తారకేశ్వరరావు వైద్యరంగానికి వెన్నె తెచ్చారని లయన్స్ పూర్వ గవర్నర్ డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి అన్నారు. ఈనెల 31వ తేదీన విశాఖపట్నం ప్రాంతీయ కంటి ఆసుపత్రి ప్రొఫెసర్ మరియు విభాగాధిపతిగా పదవీ విరమణ చేయబోతున్న డాక్టర్ తారకేశ్వరరావు గజపతినగరం లైన్స్ క్లబ్ చైతన్య భారతి సంయుక్తంగా బుధవారం పౌర సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో పేరెన్నిక గల తారకేశ్వరరావు అని డాక్టర్ ఎ ఎల్ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ వి కృష్ణారావు బెల్లాన లక్ష్మీ నరేన్ చైతన్య భారతి ప్రధాన కార్యదర్శి బొంతల కోటి శంకర్రావు లో ప్రసంగిస్తూ సన్మాన గ్రహీత డాక్టర్ తారకేశ్వరరావు మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉండడానికి గ్రామానికి చెందిన ప్రజలు డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి సహకారం మరువలేనిది అని రాబోయే రోజుల్లో గజపతినగరం నుండి వైద్య సేవలు తిరిగి ప్రారంభిస్తారని అనంతరం శంకర్రావు డాక్టర్ అరుణ్ కుమారి దంపతులు కు ఘనంగా సత్కరించారు.

కొట్టం హైస్కూల్‌లో క్రీడా పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నెహ్రూ యువ కేంద్రం, టి ఎస్ ఎస్ సొసైటీ (ఎన్జీవో) వారి ద్వారా గ్రామస్థాయి ఆటల పోటీలను జిల్లా పరిషత్ హై స్కూల్ కొట్టంలో నిర్వహించారు. గ్రామంలో ఉన్న యుక్త వయసు గల బాల బాలికలకు కబాడీ, రన్నింగ్ ,వాలీబాల్ పోటీలను నిర్వహించి బహుమతులకు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రమాదిత్య మాట్లాడుతూ గ్రామస్థాయి ఆటల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ...

ఉచిత ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖధికారి కృష్ణమూర్తి అధ్యక్షతన జడ్పీ పాఠశాల హెచ్ఎం త్రినాథరావు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్ప నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి అంకురం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. చదువులో సమానత్వం ఉండాలనే ఉద్దేశంతో, పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని ఆయన కొనియాడారు. మరోవైపు రానున్న రోజుల్లో ఆరో తరగతి నుంచి 12 వ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయబోతున్నారని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు ఇంత చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ని విద్యార్థులు తల్లిదండ్రులు నిండుమనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోగి గౌరి,జడ్పీటీసీ రామారావు,సర్పంచ్ కండి రమేష్,,తాసిల్దార్ ఈవోపీఆర్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు వైసీపీ నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ...

పార్వతీపురం రూరల్: విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బలగ రేవతమ్మ అన్నారు బుధవారం మండలంలోని తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రేవతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ట్యాబులను పంపిణీ చేస్తుందని పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. విద్యార్థులు వీటిని వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిసిహెచ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బలగ నాగేశ్వరరావు, అదేవిధంగా మండలం, పెద్దమరికి ఎంపీయుపి పాఠశాలలో బైజు టాబ్ లు పంపిణీ, విద్యా అభివృద్ధిలి లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలి లిచేపట్టినటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజు టాబ్ లు పంపిణీ, కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మి చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్, హిమరక గంగ, మాజీ సర్పంచ్, రాగాల సోమశేఖర్, పెద్దలు బోగి జగన్నాథ, తుమరాడ పకీరు నాయుడు, పీడక గుంపస్వామి, చేతులమీదుగా 17 టాబ్ లు విద్యార్థులకు అందజేశారు.

చీపురుపల్లిలో ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి : గరివిడి మండలం కాపుసెంబాం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కేటాయించిన ట్యాబ్స్ లను పంపిణి కార్యక్రమంలో మండల విద్యా అధికారి పి. రామారావు. గ్రామ సర్పంచ్ లెంక సుశీల.సొసైటీ ప్రెసిడెంట్ లెంక శ్రీరాములు.ఎంపీటీసీ సంజీవ్ రావు పాల్గొన్నారు. అనంతరం ఆ కార్యక్రమం ఉద్దేశించి లెంక శ్రీరాములు మాట్లాడారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్ లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారి పి. రామారావు.గ్రామ సర్పంచ్ లెంక సుశీల మరియు సొసైటీ ప్రెసిడెంట్ లెంక శ్రీరాములు. ఎంపీటీసీ సంజీవ్ రావు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూళి కేశ్వరావు. తదితరులు పాల్గొన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని సంతగయిరమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ గోగాడ కళావతి, హెచ్.ఎం, ఉపాధ్యాయులు ట్యాబులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం కె.బంగారు నాయుడు మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి, మన పిల్లలు ప్రపంచ స్థాయిలో విద్యాపరంగా పోటీ పడటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్స్ బాగా ఉపకరిస్తాయని గుర్తు చేశారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్యతో కూడిన ఈ టాబ్స్ పంపిణీ చేసారని, అత్యంత ఖరీదైన ఈ టాబ్ ని ఉచితంగా పంపిణీ చేశారని, పిల్లలు ఈ టాబులను సద్వినియోగం చేసుకోవడంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలతో అధ్యాయాల వారీగా కంటెంట్ ఇండెక్స్ చేశారని, ప్రతి అధ్యాయం 2 నుంచి 4 నిమిషాల నిడివితో అనేక వీడియోలుగా విభజించారన్నారు. మొత్తం 300 వీడియోలతో 57 అధ్యాయాలు, 472 కాన్సెప్టులున్నాయి అని, ప్రతి అంశంపై వివరణాత్మక వీడియోలతో పాటు అన్ని సబ్జెక్టులకు సంబంధించి 168 ప్రశ్న పత్రాలను పొందుపరిచారు అని తెలిపారు. బైజూస్ కంటెంట్ ఒకసారి పాఠాలను అప్‌లోడ్ చేస్తే ఆఫ్‌లైన్‌లో విద్యార్థులు చదువుకునే వెసులుబాటు కల్పించారన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు, విద్యుత్ లేకపోయిన, ఏ సమయంలో అయినా చదువుకోవాలన్నది ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, వార్డు సభ్యులు గోగాడ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్లైన్ తరగతులతో ముఖ్యమంత్రి ఆశయం నెరవేర్చాలి.

విశాలాంధ్ర-కురుపాం: బైజూస్ ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయం విద్యార్థులు నెరవేర్చాలని మొండెంఖల్ సర్పంచ్ ఐ.గౌరీశంకర్ అన్నారు.మొండెంఖల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ ఐ. గౌరీ శంకర్ బుధవారం బైజూస్ ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగ న్మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చేసుకుని బైజూస్ ఆన్లైన్ తరగతుల కోసం ట్యాబ్ లు మంజూరు చేశారు.